# అంతర్యామీ అలసితి సొలసితి

అంతర్యామీ అలసితి సొలసితి యింతట నీశర ణిదె చొచ్చితిని // పల్లవి //

కోరినకోర్కులు కోయనికట్లు తీరవు నీ వవి తెంచక
భారపుఁబగ్గాలు పాపపుణ్యములు నేరుపులఁ బోనీవు నీవు వద్దనక // అంత //

జనులసంగములఁ జక్కరోగములు విను విడువవు నీవు విడిపించక
వినయపుదైన్యము విడువనికర్మము చన దది నీవిటు సంతపరచక // అంత //

మదిలోచింతలు మయిలలు మణుఁగులు వదలవు నీవవి వద్దనక
యెదుటనె శ్రీవేంకటేశ్వర నీ వదె అదనఁ గాచితివి అట్టిట్టనక // అంత //



Contributed By: Somayajulu Sistla

www.telugulyrics.org